
RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | బుధవారం | పేజీలు : 6
సంపుటి : 3, సంచిక : 306 | నవంబర్ 12, 2025 | వెల : రూ.3-00



ఇండ్లపై ఎంపీడీవోలు ప్రతి రోజు సమీక్ష చేయాలి

3లో..

# ఉగ్ర కుట్రలో డాక్టర్లు..!



- ఐదుగురు వైద్యుల పాత్రపై అనుమానాలు
- ఢిల్లీ పేలుడు ఘటనలో ముమ్మర దర్యాప్తు
- దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ఆఫీసర్ల విచారణ
- రంగంలోకి కేంద్ర దర్యాప్తు సంస్థలు.. ముగ్గురు అదుపులోకి..

**వేద న్యూస్, డెస్క్:**

దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడుతో నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఎర్రకోట సమీపంలోని పార్కింగ్ ఏరియాలో హ్యుందాయ్ ఐ20 కారులో సంభవించిన పేలుడు ధాటికి పరిసర ప్రాంతాల్లో గాజు తలుపులు, వాహనాలు దెబ్బతిన్నాయి. ఈ ఘటనకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు వెలుగులోకి రాగా, ఆ కారును నడిపిన వ్యక్తి డాక్టర్ ఉమర్ నబీ అని పోలీసులు అనుమానిస్తున్నారు. కశ్మీర్‌లో తీగలాగితే ఫరీదాబాద్, లఖ్నవూ ప్రాంతాల్లో డొంక కదులుతున్న పరిస్థితి నెలకొంది. గత రెండు రోజులుగా దేశవ్యాప్తంగా విచారణ అధికారులు అనేక ప్రాంతాల్లో ఉగ్ర ముఠాలను ఛేదిస్తున్నారు. ఇప్పటివరకు బయటపడిన వివరాల ప్రకారం, ఈ ఉగ్ర కుట్రల్లో భాగమైన వారిలో ఐదుగురు డాక్టర్లు ఉన్నారని వెల్లడైంది. వైద్య వృత్తిలో ఉన్నవారు ఉగ్రవాద సంస్థలతో సంబంధం పెట్టుకోవడం ఆశ్చర్యకరంగా మారింది.

**- విస్తృతంగా ఉగ్ర నెట్‌వర్క్**

జమ్మూకశ్మీర్ పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. నిషేధిత జైషే మహ్మద్, అన్సార్ గజ్వత్ ఉల్ హింద్ ఉగ్ర సంస్థలతో సంబంధం ఉన్న ఎనిమిది మందిని అరెస్టు చేశారు.వీరిలో ముగ్గురు వైద్యులు అదీల్ అహ్మద్, ముజమ్మిల్ షకీల్, షాహిన్ ఉన్నారు. వారిలో షాహిన్ అనే మహిళా డాక్టర్ లఖ్‌నవూలో అరెస్టయ్యింది. ఆమె వాహనంలోనుంచి పోలీసులు ఏకే-47 తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. జమ్మూకశ్మీర్, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్ర పోలీసులు, కేంద్ర ఏజెన్సీలు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో 2,900 కిలోల పేలుడు పదార్థం అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్, సల్ఫర్ వంటి రసాయనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలు వెలుగులోకి రావడంతో ఫరీదాబాద్, కశ్మీర్, లఖ్‌నవూ ప్రాంతాల్లో ఉగ్ర నెట్‌వర్క్ విస్తృతంగా పనిచేస్తోందని అధికారులు భావిస్తున్నారు. పోలీసుల ప్రాథమిక దర్యాప్తు ప్రకారం.. ఉమర్ నబీ ఒకప్పుడు ఫరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ మెడికల్ కాలేజీలో రెసిడెంట్ డాక్టర్‌గా పనిచేశాడు. అక్కడే మరో ఉగ్ర అనుమానితుడు ముజమ్మిల్ షకీల్ సీనియర్ రెసిడెంట్‌గా పని చేస్తున్నాడు. ఇద్దరూ ఒకే ఆసుపత్రిలో పనిచేయడం వల్ల సన్నిహితులు అయ్యారని తెలుస్తోంది.

**- సీసీటీవీ ఫుటేజీల పరిశీలన**

ఫరీదాబాద్ పోలీసులు ఉమర్, ముజమ్మిల్ కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. సీసీటీవీ ఫుటేజీలను విశ్లేషిస్తూ, వారు ఇటీవల ఢిల్లీలోకి వచ్చిన సమయాన్ని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇద్దరూ కలిసి పేలుడు పదార్థాలతో ఢిల్లీకి వచ్చారా? లేక వేర్వేరుగా కదిలారా? అనే అంశాలు పరిశీలనలో ఉన్నాయి. ఇక జమ్మూకశ్మీర్ పోలీసులు వెలుగులోకి తెచ్చిన ఉగ్ర నెట్‌వర్క్‌తో ఉమర్‌కు ఉన్న సంబంధాలపై కేంద్ర గూఢచారి సంస్థలు దృష్టి సారించాయి. ఉగ్ర ముఠాలకు వైద్యుల మద్దతు, వారి సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి అంశాలపై కూడా విచారణ కొనసాగుతోంది. అధికారుల అనుమానం ప్రకారం.. ఉమర్ గత కొంతకాలంగా ఉగ్రవాద సిద్ధాంతాల ప్రభావానికి లోనై, ప్రేరేపితుడయ్యాడు. తన సహచరుల అరెస్ట్, పేలుడు పదార్థాల స్వాధీనంతో నిరాశ చెంది, చివరకు ఆత్మాహుతి దాడి ద్వారా పేలుడు జరిపి ఉండొచ్చని భావిస్తున్నారు. అతడు జమ్మూకశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలోని



### రంగంలోకి కేంద్రదర్యాప్తు సంస్థలు

ఈ ఘటన వెనుక పెద్ద ఉగ్రవాద కుట్ర ఉందా అనే కోణంలో కేంద్ర దర్యాప్తు సంస్థలు (ఎన్ఐఏ, ఢిల్లీ స్పెషల్ సెల్) కూడా రంగంలోకి దిగాయి. పేలుడు పద్ధతి, ఉపయోగించిన పదార్థాలు, కారులో అమర్చిన డివైజ్ విధానం వంటి అంశాలను నిపుణులు పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం ఉమర్ మృతదేహం గుర్తింపు కోసం డీఎన్ఏ రిపోర్ట్ వచ్చే వరకు అధికారులు వేచి చూస్తున్నారు. ఈ కేసు వెనుక ఉన్న ఉగ్రవాద నెట్‌వర్క్ పై పూర్తి వివరాలు రాబోయే రోజుల్లో వెలుగులోకి వచ్చే అవకాశముంది.



## అందెశ్రీ పాడె మోసిన సీఎం రేవంత్ రెడ్డి

**వేద న్యూస్, హైదరాబాద్:**

ప్రముఖ కవి, రచయిత, ఉద్యమ గొంతుక, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ పార్థివ దేహాన్ని సందర్శించి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వారికి నివాళులర్పించారు. అంతిమయాత్రలో పాల్గొన్న ముఖ్యమంత్రి అందెశ్రీ పాడె మోశారు. వేలాదిగా తరలివచ్చిన అభిమానులు, సాహితీప్రియులు అక్షరయోధుడికి కడసారి వీడ్కోలు పలికారు. మొదట లాలాపేట్ జయశంకర్ స్టేడియం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్‌కేసర్ ఎన్ఎఫ్‌సీ నగర్ వరకు అంతిమ యాత్ర సాగింది. అందెశ్రీ సతీమణి మల్లుబాయి, కుమార్తెలు వాక్కులమ్మ, వెన్నెల, వేకువ, కుమారుడు దత్తు సంప్రదాయం పద్ధతిలో కర్మకాండలను నిర్వహించగా, అధికారిక లాంఛనాలతో అందెశ్రీ అంత్యక్రియలు పూర్తయ్యాయి. ముఖ్యమంత్రి అందెశ్రీ కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంతిమయాత్ర కార్యక్రమాన్ని దగ్గరుండి పరిశీలించారు. సాహిత్య సమరయోధుడి అంతిమయాత్రలో ముఖ్యమంత్రితో పాటు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, ధనసరి అనసూయ సీతక్క, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, కేశవరావు, పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు.



## అమర్ రహే అందెశ్రీ

### - అంతిమయాత్రలో నినాదాలు చేసిన మంత్రి సీతక్క

**వేద న్యూస్, హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రజా కవి అందెశ్రీ పార్థివ దేహానికి మంత్రి సీతక్క పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. కవిస్ఫూర్తిగా, ఉద్యమ గళంగా నిలిచిన అందెశ్రీ మరణం తాను తట్టుకోలేనిదని ఆమె తెలిపారు. "తెలంగాణ స్ఫూర్తిని పదాల్లో మలిచిన ఆ మహాకవి లేకపోవడం ఎంతో బాధాకరం" అని సీతక్క కన్నీటి కళ్లతో అన్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చిన మంత్రి సీతక్క, ఈ దుఃఖ సమయంలో ధైర్యంగా ఉండాలని వారిని ప్రోత్సహించారు. తెలంగాణ ఆత్మకు అక్షరరూపం ఇచ్చిన వ్యక్తిగా అందెశ్రీ ఎప్పటికీ ప్రజల హృదయాల్లో నిలుస్తారని పేర్కొన్నారు. అంతిమయాత్రలో మంత్రి సీతక్కతో పాటు సహచర మంత్రి పొన్నం ప్రభాకర్, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొ న్నారు. తార్నాక నుంచి ఘాట్ కేసర్ వరకు సాగిన అంతిమ యాత్ర లో "అమర్ రహే అందెశ్రీ" అంటూ నినాదాలు చేస్తూ సీతక్క ముందుండి నడిచారు. జయజయహే తెలం గాణ స్ఫూర్తిని స్మరించుకుంటూ సీతక్క మాట్లాడుతూ.. "ఆయన కలం ఆగిపోయినా, ఆయన గళం తెలంగాణ గుండెల్లో ఎప్పటికీ ప్రతిధ్వనిస్తుంది" అన్నారు. ప్రజాకవిని వీడ్కోలు పలికిన ఆ క్షణాలు సాహిత్యలోకాన్ని కన్నీటి పర్యంతం చేశాయి.




## ఫేక్ ఆఫర్ లెటర్లతో జాగ్రత్త

- ☐ హెచ్చరిస్తున్న తెలంగాణ పోలీస్
- ☐ తెలియని నంబర్ల నుంచి వచ్చే జాబ్ ఆఫర్ మెసేజ్‌లను నమ్మవద్దు
- ☐ జాబ్ కోసం ఎవరికి డబ్బులు పంపించొద్దు
- ☐ ఫేక్ ఆఫర్ లెటర్లను ఉపయోగించి మోసాలు పెరుగుతున్నాయి

**వేద న్యూస్, హైదరాబాద్:**

ఆన్‌లైన్‌లో ఫేక్ జాబ్ ఆఫర్ల పేరుతో జరుగుతున్న మోసాలపై తెలంగాణ పోలీస్ హెచ్చరిక జారీ చేసింది. ఇటీవల సోషల్ మీడియాలో, మెసేజ్‌ల రూపంలో "మీరు ఎంపికయ్యారు", "ట్రైనింగ్ ఫీజు చెల్లించండి" అంటూ ప్రజలను మోసం చేసే ఘటనలు పెరుగుతున్నాయని పోలీసులు వెల్లడించారు. తెలియని నంబర్ల నుంచి వచ్చే జాబ్ ఆఫర్‌లు, రిక్రూట్‌మెంట్ కాల్స్, ఈమెయిల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "జాబ్ కోసం ఎవరికి డబ్బులు ఇవ్వొద్దు, తెలియని లింకులు క్లిక్ చేయొద్దు" అని పోలీస్ శాఖ స్పష్టంగా పేర్కొంది. నిజమైన కంపెనీలు ఎప్పుడూ డబ్బులు అడగవని, ఫీజులు చెల్లించమని కోరవని పోలీసులు గుర్తుచేశారు. పోలీసులు సోషల్ మీడియాలో షేర్ చేసిన పోస్టర్‌లో, ఫేక్ ఆఫర్ లెటర్ మోసాలను గుర్తించేందుకు సూచనలు ఇచ్చారు. నిజమైన కంపెనీల



# పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి :**



నల్లబెల్లి మండలం నాగరాజు పల్లి గ్రామం పరిధిలోని పంతులుపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వస్థ్య (ఆర్ బి ఎస్ కే) కార్యక్రమంలో సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ వి.భవిత, డాక్టర్ డి.స్వర్ణలత ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడుతున్న విద్యార్థులకు ఆరోగ్యపరంగా పలు సూచనలు చేసి, మారుతున్న వాతావరణ పరిస్థితులలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇంటి వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ బి ఎస్ కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి.భవిత మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటే చదువులో రాణించగలదానికి అవకాశం ఉంటుందని, చిన్నతనం నుండే పరిశుభ్రత పాటిస్తూ పోషకాహారం తీసుకోవడం వల్ల పిల్లలు ఎదుగుదలతో పాటు జ్ఞాన సమపార్జననకు ఆరోగ్యం సహకరిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంతులుపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్ణ కంటి రామ్మూర్తి, సహోపాధ్యాయులు కూనమళ్ల రాజన్ బాబు, ఆర్ బి ఎస్ కే ఫార్మసిస్టు స్మిత, ఏఎన్ఎం జులేఖ పాల్గొన్నారు.

# కలం యోధుడు అందేశ్రీకి అధ్యాపకుల ఘన నివాళి

**వేద న్యూస్, హైదరాబాద్ ఎడ్యుకేషన్:**

హైదరాబాదులో అకస్మికంగా గుండె పోటుతో మరణించిన గళం యోధుడు కలం యోధుడు డాక్టర్ అందేశ్రీకి ఘనమైన నివాళులర్పించినట్లు తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ – 475 రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ వస్కుల శ్రీనివాస్, డాక్టర్ కుప్పిశెట్టి సురేష్ లు తెలిపారు. హైదరాబాదులో గుండెపోటుతో ఆకస్మికంగా మరణించిన డాక్టర్ అందెశ్రీ భౌతిక దేహాన్ని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ –475 తరపున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్, కొప్పిశెట్టి రమేష్ సందర్శించి డాక్టర్ అందెశ్రీ భౌతిక దేహానికి ప్రముఖ కవి, రచయిత యాకూబ్ తో కలిసి ఘనమైన నివాళి అర్పించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అందెశ్రీ తెలుగు సాహిత్య రంగానికి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతాన్ని రచించి యావత్తు తెలంగాణ ప్రజానీకాన్ని ఉద్యమంలో ఒకటిగా చేసి తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకమైన చైతన్య భావాన్ని అందజేసి, తెలంగాణ రాష్ట్ర సాధనలో తన వంతు పాత్రను పోషించారని తెలిపారు. మనుషుల్లో మాయమైపోతున్న మానవత్వాన్ని గుర్తుచేస్తూ మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు అనే గీతంలో మనిషిలోని మానవత్వాన్ని, గొప్పతనాన్ని చాటిచెప్పుతూ మనుషులందరూ మానవత్వాన్ని అలవర్చుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించాడు. దళిత కుటుంబంలో పుట్టి పుట్టుక నుంచే పేదరికం అనుభవిస్తూ కష్టాలు అనుభవించి శ్రమైక జీవనాన్ని కొనసాగిస్తూ నిత్యం ప్రజా సమస్యలపై తన గళాన్ని, కలాన్ని సంధిస్తూ



తెలుగు సాహిత్య రంగం, తెలంగాణ ఉద్యమంలో తనదైన ముద్రను సృష్టించుకున్నాడని తెలిపారు. కాకతీయ విశ్వ విద్యాలయం అందెశ్రీ చేసిన సాహిత్య కృషిని, సమాజ సేవలకు గుర్తింపుగా డాక్టరేట్ బిరుదుతో గౌరవించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అందెశ్రీ కుటుంబానికి తీవ్ర సంతాపాన్ని, సానుభూతిని తెలియజేసినట్లు తెలిపారు.

# వీధికుక్కల భీభత్సం..

## – ఇద్దరికి తీవ్ర గాయాలు!

**వేద న్యూస్,కోనరావుపేట:**



రాజన్న సిరిసిల్ల జిల్లా ?కోనరావుపేట మండలంలోని కనగర్తి గ్రామంలో వీధికుక్కల దాడిలో ఇద్దరు తీవ్రంగా గాయపడిన సంఘటన చోటుచేసుకుంది. గ్రామంలోని ద్యావనపెల్లి కౌసల్య మరియు లింగంపల్లి దేవయ్య అనే ఇద్దరిపై వీధికుక్కలు ఒక్కసారిగా దాడి చేశాయి. ?ఈ ఊహించని దాడిలో కౌసల్య, దేవయ్యలకు తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే స్పందించిన స్థానికులు క్షతగాత్రులను హుటాహుటిన చికిత్స నిమిత్తం అస్పత్రికి తరలించారు.?కనగర్తిలో వీధికుక్కల బెడద తీవ్రంగా ఉందని, ఇటీవల కాలంలో పలువురిపై దాడులు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వీధికుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# దేవరకొండను జిల్లాగా ప్రకటించాలి

**వేద న్యూస్, దేవరకొండ :**



దేవరకొండను జిల్లాగా ప్రకటించాలని గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేతావత్ బాబురాం నాయక్ అన్నారు. (దేవరకొండ జిల్లా) దేవరకొండ ప్రాంతం చారిత్రకంగా, భౌగోళికంగా, సాంస్కృతికంగా మరియు సామాజికంగా అత్యంత ప్రాధాన్యం కలిగిన ప్రాంతమని, అయినప్పటికీ అభివృద్ధి పరంగా తీవ్ర వెనుకబాటుతనం కొనసాగుతుందని గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేతావత్ బాబురాం నాయక్ తెలిపారు. దేవరకొండను తక్షణమే స్వతంత్ర జిల్లాగా ఏర్పాటు చేయాలని ఆయన పత్రికా సమావేశంలో డిమాండ్ చేశారు.ఆయన మాట్లాడుతూ దేవరకొండ ఖిల్లా చారిత్రకంగా పద్మరాజుల పాలనలో పరిపాలనా, సైనిక మరియు సాంస్కృతిక కేంద్రంగా నిలిచిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చిహ్నంలో ఉన్న పూర్ణకుంభం కూడా దేవరకొండ ఖిల్లా నుంచే తీసుకెళ్లబడిందని చారిత్రక వాస్తవాన్ని గుర్తు చేశారు. ఆయన అభిప్రాయంలో, ఈ ప్రాంతానికి చారిత్రక గుర్తింపు ఉన్నప్పటికీ ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికలు సరైన స్థాయిలో చేరలేకపోయాయి.దేవరకొండ మరియు పరి సర ప్రాంతాల్లో ఉన్న ప్రధాన సమస్యలను ఆయన వివరించారు. ఉన్నత విద్యా సదుపాయాలు తక్కువ ప్రభుత్వ వైద్య వ్యవస్థ బలహీనంగా ఉందిఆడపిల్లల విద్య, రక్షణ సమస్యలు ఇప్పటికీ తీవ్రముగా ఉన్నాయి గిరిజన గ్రామాల్లో త్రాగునీరు, రవాణా, ఉపాధి, వసతి వంటి కనీస వసతులు అందుబాటులో లేవుజిల్లా స్థాయి కార్యాల యాలు లేకపోవడంతో ప్రజలు చిన్న పనులకైనా దూర పట్టణాలకు వెళ్లాల్సి వస్తోంది"దేవరకొండ జిల్లాగా రూపుదిద్దుకుంటే పరిపాలన ప్రజలకు దగ్గరవుతుంది. అభివృద్ధి అన్ని గ్రామాల వరకూ సులభంగా చేరుతుంది. ఇది ప్రాంత ప్రజల హక్కు మరియు సామాజిక న్యాయానికి కీలకమైన అంశం" అని బాబురాం నాయక్ పేర్కొన్నారు. ప్రస్తుతం దేవరకొండ నుండి జిల్లా కేంద్రం నల్లగొండకు వెళ్లాలంటే దాదాపు 160 కిలోమీటర్లు ప్రయాణించాలి. అదే విధంగా డిండి మండలం ప్రజలు నల్లగొండకు చేరుకోవాలంటే సుమారు 130 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తోంది. ఈ విస్తారమైన దూరాల మధ్యలో ప్రజలకు సహాయపడే ఏ 'భోగి' కేంద్రం లేదా ఉప పరిపాలనా కేంద్రం లేదు. దీంతో ప్రజలు ప్రతీ చిన్న ప్రభుత్వ పనికీ పెద్ద ఖర్చు, సమయం వెచ్చించాల్సి వస్తోంది. దేవరకొండను జిల్లాగా చేస్తే ఈ ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది, ప్రజలకు అన్ని విధాలుగా సౌకర్యాలు సమృద్ధిగా అందుతాయి" అని ఆయన స్పష్టం చేశారు."మా డిమాండ్‌ను న్యాయబద్ధంగా, రాజ్యాంగపరంగా సాధించుకుంటాం. త్వరలో ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ నేతలు మరియు జాతీయ పార్టీలకు అధికారిక ప్రతినిధి పత్రం సమర్పిస్తామన్నారు .ప్రభుత్వం స్పందించే వరకు దేవరకొండ జిల్లాకు సంబంధించిన ఉద్యమం కొనసాగిస్తాం" అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేతావత్ మహేందర్, కోర్ర మకట్‌లాల్, రామావత్ సాయి, కట్ట భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

## – పాలిటెక్నిక్ జెఏసీ ఛైర్మన్ మేకల అక్షయ్ కుమార్

**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి :**



రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రిన్సిపాల్, శాఖాధిపతి, ఆఫీస్ సూపరిండెంట్స్, హాస్టల్ మేనేజర్స్ పోస్టులు ఖాళీగా ఉండి అదనపు భాధ్యతలతో ఆయా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నారని జెఏసీ రాష్ట్ర ఛైర్మన్ మేకల అక్షయ్ కుమార్ అన్నారు. మంగళవారం వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుంచి ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయా సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండకపోవడం కారణంగా విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కావున విద్యార్థుల, ఉద్యోగుల సంక్షేమం దృష్ట్యా ఖాళీగా ఉన్న ఆయా పోస్టుల భర్తీకి సంబంధిత సాంకేతిక విద్యాశాఖ ఉన్నతాధికారులు, జిల్లా అధికార యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి ఖాళీ పోస్టుల భర్తీకి కృషి చేయాలని కోరారు. తద్వారా నిరుద్యోగ సమస్య పరిష్కారానికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ విద్యార్థి జెఏసి నాయకులు దొడ్డిపల్లి కుమార్, పూదరి శ్రీకాంత్ పటేల్, బానోత్ వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వ్యాధి నివారణ కార్యక్రమం



**వేద న్యూస్, టేక్మాల్ :**

మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో మంగళవారం కూసంగి గ్రామము లో ఉచిత పశువైద్య శిబిరము నిర్వహించడం జరిగింది. జాతీయ పశువైద్య నియంత్రణ పథకంలో భాగంగా అక్టోబర్ 15 నుండి నవంబర్ 14 వ తేదీ వరకు జిల్లా లోని అన్ని మండలలో గల జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యం లో 1,52,534 పాడి రైతులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం జరుగుతుంది అని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్. వెంకటయ్య తెలిపారు. గాలికుంటు వ్యాధి యొక్క ప్రాముఖ్యతను వివరించారు. గాలికుంటు వ్యాధి పశువులలో వచ్చే అంటువ్యాధి. ఈ వ్యాధి వచ్చిన పశువులలో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోతుంది, ఉత్పాదక శక్తి తగ్గిపోతుంది.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సౌజన్యం తో పాడి రైతులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా ఇవ్వడం జరుగు తుంది.3 నెలల పైబడిన పశు వులకు మరియు చూడి పశువులకు కూడా కచ్చితంగా టీకాలు ఇప్పించాలని పేర్కొన్నారు.వ్యాధి వచ్చిన తరువాత చికిత్స కన్నా నివారణ ముఖ్యం కాబట్టి పశు పోషకులు కచ్చితంగా టీకాలు ఇప్పించాలని పేర్కొన్నారు. పాడి రైతులకు మేలు జాతి పశు సంపద అభివృద్ధి మరియు పశు గ్రాసాల సాగు ప్రాముఖ్యత, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,పశుపాకల పరిశుభ్రత గురించి, దూడలలో నట్టల నివారణ మందులు త్రాగించడం వలన కలుగు ప్రయోజనాల గురించి పశుపోషకులకు అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమం లో మండల పశువైద్య అధికారులు డా, నాగరాజు, డా.సౌమ్య, డా.నాగార్జున పాటిల్, డా.ప్రవీణ్ డా,.నిస్సీ జాయిస్ మరియు జూనియర్ వెటరినరీ ఆఫీసర్ యం.హన్మంతు, యం.సతీష్ కుమార్ మరియు సిబ్బంది కృష్ణ,పరమయ్య గోపాలమిత్ర రవి గ్రామ పశు పోషకులు పాల్గొన్నారు.

# ఇళ్ల బిల్లుల కోసం రోడ్డెక్కిన లబ్ధిదారులు..!

**వేద న్యూస్, రుద్రూర్ :**



రుద్రూర్ మండలం బొప్పాపూర్ గ్రామానికి చెందిన సుమారు 24 మంది డబుల్ బెడ్ లబ్ధిదారులు గత ప్రభుత్వ హయాంలో ఇండ్లు కట్టుకున్నారు. ఇప్పటివరకు బిల్లులు రాలేదని రుద్రూర్ – బోధన్ రహదారిపై మంగళవారం లబ్ధిదారులు రాస్తారోకో నిర్వహించారు. తమ ఇంటి బిల్లులు గత 4 సంవత్సరాల నుంచి రావడం లేదని వాపోయారు. బిల్లులు వచ్చిన కూడా తమకు ఇవ్వడంలేదని వాపోయారు. వెంటనే బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు అక్కడికి చేరుకొని వారికి నచ్చజెప్పి శాంతింపజేశారు. డబులు బెడ్ రూమ్ బిల్లులు వెంటనే ఇప్పించాలని తహశీల్దార్ తారాబాయికి వినతిపత్రం అందజేశారు.

# ఘనంగా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

**వేద న్యూస్,ఇల్లంతకుంట:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. భారత స్వాతంత్ర్య సమరయోధుడు, విద్యావేత్త, భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ దేవరాజం అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో ఆజాద్ చిత్రపటానికి పుష్పార్చన చేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు "జై హింద్" నినాదాలతో ఆయన సేవలను స్మరించారు. ప్రిన్సిపల్ దేవరాజం మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశ తొలి విద్యామంత్రి మాత్రమే కాకుండా ప్రముఖ రచయిత, స్వాతంత్ర్య ఉద్యమ కార్యకర్త, గొప్పనాయకుడని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశ విద్యా రంగానికి బలమైన పునాది వేశారని తెలిపారు. విశ్వవిద్యాలయాల స్థాపన, జాతీయ విద్యా విధానాల రూపకల్పనలో ఆయన చేసిన కృషి అపారమని అన్నారు. దేశవ్యాప్తంగా ఆయన జన్మదినాన్ని "జాతీయ విద్యా దినోత్సవం"గా జరుపుకోవడం ఆయన విద్యా సేవలకు ఇచ్చిన గౌరవ సూచకమని పేర్కొన్నారు.ఆజాద్ భారతీయ విద్యా వ్యవస్థ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పునాదులు వేసిన దూరదృష్టి కలిగిన నాయకుడు. విద్య ద్వారా సమాజ ప్రగతిని సాధించవచ్చని ఆయన విశ్వసించేవారని ప్రిన్సిపల్ వివరించారు. ప్రతి విద్యార్థి ఆయన చూపిన మార్గాన్ని అనుసరించి జ్ఞానం,



సద్గుణాలు, దేశభక్తి విలువలను జీవితంలో ఆచరించాల్సిన అవసరం ఉందని సూచించారు. లెక్చరర్లు మాట్లాడుతూ ఆజాద్ జీవితం విద్యా ప్రేరణకు ప్రతీకమని, స్వాతంత్ర్య సమరంలో ఆయన గాంధీతో కలిసి దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని గుర్తు చేశారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో కూడా ఆయన ఆలోచనలు ప్రతిఫలించాయని పేర్కొన్నారు.

# ఏటీసీతో ఉపాధి అవకాశాలు మెరుగు

## – ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**వేద న్యూస్,తంగళ్ళపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని ఏటీసీ కేంద్రాన్ని మంగళవారం పరిశీలించారు.ఏటీసీలోని సీ ఎన్ సీ మ్యాచింగ్ టెక్నీషియన్, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫాక్చరింగ్ టెక్నీషియన్, మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ టెక్నీషియన్, మెకానిక్ ఎలెక్ట్రిక్ వెహికల్, వర్చువల్ అనాలిసిస్ అండ్ డిజైనర్ ఎఫ్ఈఎం కోర్సుల్లో బాగంగా వివిధ యంత్రాలపై శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు. ఎక్కడి నుంచి వస్తున్నారు? విద్య బోధన, ప్రాక్టికల్ అంశాలపై పలు ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. మొత్తం ఎంత విద్యార్థులు చదువుతున్నారని ప్రిన్సిపాల్ ను అడగగా, 172 మంది విద్యార్థులకు గాను 166 మంది చదువుతున్నారని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి ప్రిన్సిపాల్ తీసుకెళ్లారు. వివిధ కోర్సుల ల్యాబ్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. యువత ఏటీసీ సెంటర్లు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తరగతులకు వచ్చే విద్యార్థులు ప్రతి అంశాన్ని లోతుగా తెలుసుకోవాలని, ప్రాక్టికల్ ను కూడా నిత్యం సాధన చేయాలని సూచించారు. ఈ దశలో నేర్చుకున్న అంశాలు ఉద్యోగానికి, వృత్తి జీవితంలో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి నిముషం విలువైనదని, తరగతులను వినియోగించు కోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ కవిత, తహసీల్దార్ జయంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు గంట రవికుమార్ ఫౌండేషన్ అండ



**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

పేద విద్యార్థులకు అండగా నిలుస్తూ..పదో తరగతి పరీక్ష ఫీజు చెల్లిం చేందుకు జి ఆర్ కె ఫౌండేషన్ ముందుకు వచ్చింది. ఈమేరకు వరంగల్‌లోని శివనగర్ ప్రభుత్వ పాఠశాలలో చదివే 60 మంది టెన్త్‌క్లాస్ విద్యార్థులందరికీ పరీక్ష ఫీజు చెల్లిస్తూ ఫౌండేషన్ నుంచి చెక్కును అందించారు. ఈ సందర్భంగా జి ఆర్ కె ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ తమవంతు సాయంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు పేర్కొన్నారు. అంతేకాదు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఇటీవల విద్యార్థులకు చేస్తున్న సేవలను ప్రేరణగా తీసుకున్నట్టు వెల్లడించారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని గంట రవికుమార్ ఆకాంక్షించారని, చదవుకు పేదరికం అడ్డుకారాదని, నిరుపేద విద్యార్థుల్ని ఆదుకునేందుకు తనవంతు సహకారం చేస్తానని, జి ఆర్ కె ఫౌండేషన్ కూడా అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. శివనగర్ పాఠశాల టెన్త్ విద్యార్థుల ఫీజు చెల్లించేందుకు సంబంధిత చెక్కును పాఠశాల హెచ్ఎం నరేందర్‌కు అందించినట్టు తెలిపారు. అదేవిధంగా డిసెంబర్ 1వ తేదీ నుండి 8, 9, 10వ తరగతులు చదివే పేద మరియు ఉత్తమ విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత ట్యూషన్ కి శ్రీకారం చుట్టారని జి ఆర్ కే ఫౌండేషన్ సభ్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మహమ్మద్ రఫీ, కందుకూరి విజయ్ కుమార్, సామల శ్రీనివాస్, పాలకుర్తి విక్రమ్ గౌడ్, కాళీ రాజు పాల్గొన్నారు.

# ఇండ్లపై ఎంపీడీవోలు ప్రతి రోజు సమీక్ష చేయాలి

## – ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**వేద న్యూస్,రాజన్న సిరిసిల్ల:**

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై ఎంపీడీవోలు ప్రతి రోజు సమీక్ష చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై జిల్లాలోని జడ్పీ సీఈవో, ఆర్డీవోలు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు ఇతర శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, పీడీ హౌసింగ్ తో కలిసి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.సొంత ఇంటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని, దీనిలో భాగంగా లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ. 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నదని తెలిపారు.ఇండ్లు కట్టుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న మహిళా సంఘాల సభ్యులకు డీఆర్డీఓ, మెప్మా నుంచి ఆర్థిక సహాయం అందించాలని సూచించారు. ఇసుక ఇబ్బందులు ఉంటే తహసీల్దార్లతో ఆయా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు మాట్లాడాలని ఆదేశించారు. తమ పరిధిలోని రీచ్ ల నుంచి ఇసుక తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఎంపీడీవో తమ పరిధిలోని పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై రోజు టెలీ కాన్ఫరెన్స్ చేయాలని సూచించారు. పీడీ హౌసింగ్, మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈలు తమ మండలాల్లో ఇండ్ల నిర్మాణాల పురోగతి పరిశీలించాలని ఆదేశించారు. హౌసింగ్, ఇతర అధికారులు తమ పరిధిలో ఇండ్ల ఫోటోలు తీసి ఆన్లైన్లో అప్ లోడ్ చేయాలని, పూర్తి అయిన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించేం దుకు సిద్ధం చేయాలని సూచించారు. త్వరితగతిన తమ సొంత ఇంటి కలను పూర్తి చేసుకునేలా అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీల సభ్యులు ప్రోత్సహించాలని సూచించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారికి జరిమానా

**వేద న్యూస్,ఇల్లంతకుంట:**




రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో పోలీసు ఆధ్వర్యంలో జరిగిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన 18 మందినీ కోర్టు కానిస్టేబుళ్లు తిరుపతి, జీవన్ లు రెండవ తరగతి మేజిస్ట్రేట్ జయశ్రీ ముందు ప్రవేశపెట్టగా 26,000రూపాయలు జరిమానా విధించినట్టు ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు

# పరిమితికి మించి పిల్లలను తరలిస్తే కేసులు

## – మోటార్ వాహన తనిఖీ అధికారి వంశీధర్



**వేద న్యూస్,వేములవాడ:**

వాహనాల టాక్స్ ను క్రమం తప్పకుండా చెల్లించాలి పన్ను చెల్లించని వాహనాలకు భారీ జరిమానా నిరంతరం రవాణా శాఖ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు మోటార్ వాహన తనిఖీ అధికారి వంశీధర్ స్కూల్స్ వాహనాల్లో పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తే, అట్టి వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా మోటార్ వాహన తనిఖీ అధికారి (ఎంవిఐ) వంశీధర్ అన్నారు. వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ ప్రాంతంలో సిరిసిల్ల మోటార్ వాహన తనిఖీ అధికారి (ఎంవిఐ) వంశీధర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వాహనాలను తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎంవిఐ వంశీధర్ మాట్లాడుతూ పన్నులు చెల్లించని, ఫిట్నెస్ లేని, ఓవర్ లోడ్ ఉన్న వాహనాలను గుర్తించి జరిమానా విధించారు. జిల్లాలో వాహన తనిఖీలు నిరంతరం సాగుతాయని, పన్నులు చెల్లించకుండా, ఫిట్నెస్ లేకుండా రహదారులపైకి వస్తే వాహనాలను సీజ్ చేయడంతోపాటు భారీ జరిమానా తప్పదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రవాణా శాఖ ఎఎంవిఐ పృధ్వీరాజ్ వర్మ, కానిస్టేబుల్స్ సౌమ్య, రమ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

# ఫేక్ ఆఫర్ లెటర్లతో జాగ్రత్త

అధికారిక వెబ్‌సైట్ల ద్వారా మాత్రమే సమాచారం పొందాలని, అనుమానాస్పదమైన జాబ్ ఆఫర్‌లు వస్తే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 లేదా %ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీఙ.ఱఅ% లో ఫిర్యాదు చేయాలని సూచించారు. తెలంగాణ పోలీస్ ప్రజలకు పిలుపునిస్తూ.. "ఉద్యోగం ఆశతో మోసపోవద్దు. ఆఫర్ నిజమా కాదా అని చెక్ చేయడం మీ భద్రతకు మొదటి అడుగు" అని పేర్కొంది.

# ఉగ్ర కుట్రలో డాక్టర్లు..!

కోయిల్ గ్రామానికి చెందినవాడు. ఉమర్ తల్లి షమీమా బానో, తండ్రి జీహెచ్ నబీ భట్. భట్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేసి దశాబ్దం క్రితమే పదవీ విరమణ చేశారు. ఉమర్ 1989 ఫిబ్రవరిలో జన్మించాడు. శ్రీనగర్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్, ఎండీ (మెడిసిన్) పూర్తి చేసిన తర్వాత కొన్నేళ్లు జీఎంసీ అనంతనాగ్‌లో సీనియర్ రెసిడెంట్‌గా పనిచేశాడు. తరువాత ఫరీదాబాద్‌లోని అల్‌ఫలాహ్ మెడికల్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తించాడు.

**– ముగ్గురు వ్యక్తులు పోలీసుల అదుపులోకి..**

ఇక దర్యాప్తు దిశలో పోలీసులు మరో కీలక అడుగు వేశారు. పేలుడులో ఉపయోగించిన హ్యుందాయ్ ఐ 20 కారుతో సంబంధం ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఆ వాహనాన్ని అమ్మిన, కొనుగోలు చేసిన వారిని గుర్తించి వారిని ప్రశ్నిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. పేలుడులో ఉమర్‌తో పాటు మరికొంతమంది కూడా ఉన్నారని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. వారిని తారిఖ్ అహ్మద్ మాలిక్, ఆమిర్ రషీద్, ఉమర్ రషీద్‌లుగా గుర్తించినట్లు సమాచారం. ఈ ముగ్గురు కూడా జమ్మూకశ్మీర్ ప్రాంతానికి చెందిన వారేనని అనుమానిస్తున్నారు.

# తస్మాత్ జాగ్రత్త..!

**వేద న్యూస్,రాజన్న సిరిసిల్ల:**




రాజన్న సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 77 మంది మందు బాబులు పట్టుబడగా వారిని సిరిసిల్ల పట్టణ పోలీసులు మంగళవారం కోర్టులో ప్రవేశపెట్టగా 77 మంది మందు బాబులకు జరిమానాలు విధిస్తు మేజిస్ట్రేట్ జయశ్రీ తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ తెలిపారు. పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ, ట్రాఫిక్ ఎస్.ఐ దిలీప్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ...ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కార్యకర్తలే పార్టీ అధినేతలు : లోకేష్

**వేద న్యూస్ డెస్క్:**

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే నిజమైన బలమని, వారే పార్టీ అధినేతలని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం ఆయన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, జోనల్ కోఆర్డినేటర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాగత బలోపేతం, గ్రీవెన్స్ పరిష్కారం, బాధ్యతల పంపిణీపై విస్తృతంగా చర్చ జరిగింది. లోకేష్ మాట్లాడుతూ, "ప్రతీ కార్యకర్తకు న్యాయం జరిగేలా చూడడం, వారి అర్జీలను సమయానుకూలంగా పరిష్కరించడం ప్రతి ఎమ్మెల్యే, ఇన్‌చార్జ్ మంత్రి, జోనల్ కోఆర్డినేటర్ బాధ్యత" అని అన్నారు. అన్ని ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో గ్రీవెన్స్ కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. "ప్రజలు నేరుగా ఎదుర్కొంటున్న సమస్యలను విని, తక్షణ చర్యలు తీసుకోవడం ద్వారా పార్టీ నమ్మకాన్ని పెంచాలి" అని లోకేష్ అన్నారు. అన్ని పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులను నెలాఖరులోగా పూర్తి చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. "పదవుల భర్తీ ప్రక్రియలో కూలి చేసేవాడి కష్టం కూడా గౌరవించబడాలి. పార్టీ పునాది స్థాయిలో పనిచేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వాలి" అని లోకేష్ స్పష్టం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎదుర్కొన్న సవాళ్లు, కష్టాలు ఇప్పుడు పార్టీ బలంగా ఎదగడానికి మార్గదర్శకంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. "ప్రభుత్వంలో ఉన్నప్పుడు కంటే ఇప్పుడే ఎక్కువ ఉత్సాహంతో పనిచేయాలి. కూటమి విజయాన్ని




కాపాడుతూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలి," అని లోకేష్ దిశానిర్దేశం చేశారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, పలు జిల్లాల జోనల్ కోఆర్డినేటర్లు, పార్టీ కీలక నాయకులు పాల్గొన్నారు. పార్టీ విభాగాల సమన్వయం, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై చర్చ జరిగింది.

# విద్య ద్వారా జీవితాన్ని మెరుగుపరుచుకోవచ్చు



**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**

నవంబర్11 జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కేయూ పరిపాలన భవనంలో విశ్వవిద్యాలయ మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో సంచాలకులు డాక్టర్ కనీజ్ ఫాతిమా అధ్యక్షతన మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 137వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విసి ఆచార్య కే .ప్రతాప్ రెడ్డి, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శక్తివంతమైన సమాజ నిర్మాణానికి విద్యనే ఆయుధమని కేయూ విసి తెలిపారు. అబ్దుల్ కలాం ఆజాద్ గొప్ప ముందుచూపు కలిగిన మార్గదర్శి, భారతదేశ మొదటి విద్యామంత్రిగా వారు అందించిన సేవలు అపూర్వమైనవి, స్వాతంత్ర్య సమరంలో పాల్గొని దేశానికి ఆదర్శప్రాయుడిగా నిలిచారన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ నేటి యువత మౌలానా ఆజాద్ స్పూర్తిని కొనసాగించాలని ఆకాంక్షించారు.

# కేయూలో స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్ కోర్స్

**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**



సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ సెల్ట్ ఆధ్వర్యంలో 6 వారాలు (40రోజులు) స్పోకెన్ ఇంగ్లీష్ అండ్ కమ్యూనికేషన్ స్కిల్స్ కోర్సు నవంబర్ 21 నుండి డిసెంబర్ 31 వరకు నిర్వహించబడనుందని సెల్ట్ సంచాలకులు డాక్టర్ ఆర్. మేఘనా రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తరగతులు విశ్వవిద్యాలయ ఇంగ్లీష్ విభాగంలోని సెల్ట్ కార్యాలయంలో సాయంత్రం వేళల్లో నిర్వహించబడతాయని ఆసక్తి ఉన్న క్యాంపస్ విద్యార్థులకు రూ. 200 (రెండు వందల రూపాయల ఫీజు) ఉద్యోగులు, నిరుద్యోగులు, గృహిణీలు, ఇతరులకు రూ.1500 (పదిహేను వందల రూపాయల ఫీజు)ను ప్రిన్సిపాల్ కార్యాలయంలోని నాన్ యూనివర్సిటీ ఫండ్ అకౌంట్‌లో నవంబర్ 20వ తేదీ లోపు చెల్లించి కోర్సులో చేరవచ్చని తెలిపారు. డాక్టర్ మేఘనా రావు మాట్లాడుతూ ఈకార్యక్రమం ద్వారా విద్యార్థులు, ఇతరులు పాల్గొనేవారు ఇంగ్లీష్ మాట్లాడే నైపుణ్యాలను పెంపొందించుకొని తమ కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగు పరుచుకునే అవకాశాన్ని పొందుతారని పేర్కొన్నారు.

# పారదర్శకంగా కోతుల టెండర్ నిర్వహణ



**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

పారదర్శకంగా కోతుల టెండర్ నిర్వహణ ప్రక్రియను పూర్తి చేసినట్లు అదనపు కమిషనర్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషనర్ ఆదేశాల మేరకు నగరంలో కోతులను పట్టుకోవడానికి బాక్స్ టెండర్ ప్రక్రియ టెండర్ ను ఆహ్వానిస్తున్నట్లు షరతులతో (కండిషన్స్) తో కూడిన ప్రకటన గతం లో ఇవ్వడం జరిగిందని అందుకు అనుగుణం గా ఖాజీపేట, కాశీబుగ్గ రెండు సర్కిల్స్ పరిధి లో నిర్వహించిన టెండర్ ప్రక్రియ లో శివయ్య అను అతను ఒక కోతిని పట్టుకోవడానికి రూ.520 అని అతను సమర్పించిన దరఖాస్తులో పేర్కొనగా అతి తక్కువ గా ఇతను మాత్రమే సూచించడం జరిగినందు వల్ల రెండు సర్కిల్ లకు చెందిన కోతులను పట్టుకునే టెండర్లో ఇతనే తక్కువ కు కోడ్ చేయడం వల్ల రెండు అతనికే దక్కడం జరిగిందని మొత్తం ప్రక్రియ సిఎంహెచ్ఓ, ఎస్ఈ,వెటర్నరీ డాక్టర్, ఎం హెచ్ ఓ ఈఈ సూపరింటెంట్ ల ఆధ్వర్యం లో పారదర్శకం గా నిర్వహించినట్లు అదనపు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఎస్ఈ సత్యనారాయణ, వెటర్నరీ వైద్యులు డా.గోపాల్ రావు, ఏం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# చలి తీవ్రత పెరుగుతోంది

**– ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. రజిత సూచన**

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**

జిల్లాలో చలి తీవ్రత పెరిగినందున, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. రజిత సూచించారు.వాతావరణంలో మార్పుల కారణంగా ఉష్ణోగ్రతలు 16 డిగ్రీలకు పడిపోవడంతో, ముఖ్యంగా రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు,60 సంవత్సరాలు పైబడిన వారు మరియు చిన్నపిల్లలు తక్షణ జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు. చలికాలంలో తరచుగా దగ్గు, జలుబు, ఆయాసంతో బాధపడే అవకాశాలు ఉన్నందున, చలిని తట్టుకునేందుకు ప్రజలు తప్పనిసరిగా ఉన్ని దుస్తులు, స్వెటర్లు, మరియు మంకీ క్యాప్లను ధరించాలని డాక్టర్ రజిత తెలిపారు. ఈ చలికాలంలో ఎక్కువగా వైరస్ వల్ల జలుబు, దగ్గు, ఆయాసం ఊపిరితిత్తుల మరియు నిమోనియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆమె హెచ్చరించారు. ?ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులతో బాధపడేవారు చలిలో తిరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, బయటకు వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా మాస్కులు ధరించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈ సందర్భంగా సిరిసిల్ల జిల్లా ప్రజలకు తెలియజేశారు. ప్రజలందరూ ఆరోగ్య నియమాలు పాటించి సీజనల్ వ్యాధుల బారిన



పడకుండా ఉండాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు అవగాహన



**వేద న్యూస్, చొప్పదండి :**


కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి ఆధ్వర్యంలో నడుస్తున్న "స్నేహిత -2"రెండో దశ ప్రోగ్రాంలో భాగంగా చొప్పదండి మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల, రుక్మాపూర్ లో నిర్వహించారు. ర్యాగింగ్ చేయడం వలన విద్యార్థులు పోలీస్ కేసుల్లో ఇరుక్కుపోయి ఉన్నత చదువులు చదవకుండా అడ్డంకులు ఏర్పడి జీవితాలను స్వయంగా నాశ నం చేసు కునే వారు అవుతారని వారి తల్లి దండ్రులకు కూడా జైలు శిక్ష పడుతుందని అన్నారు. షీ టీం ఇన్చార్జి స్వప్న మాట్లాడుతూ "గుడ్ టచ్ బ్యాడ్ టచ్" ల గురించి విద్యార్థులకు చెప్పారు. "లుక్కులకు దూరంగా ఉండి బుక్కులకు" దగ్గర కావాలని "గూగుల్ కన్నా గురువే మిన్న "అని చెప్పారు. ఆడపిల్లలను వేధిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. అన్ని ప్రభుత్వ యాజమాన్యాలు మీ ముందు ఉన్నాయని మీకు ఎలాంటి సందేహాలు ఉన్నా మీరు అడిగితే మేము తీరుస్తామని చెప్పారు. టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సురేందర్ మాట్లాడుతూ ముఖ్యంగా చిన్నపిల్లలు ఎవరైనా తెలియని వ్యక్తులు చాకోలెట్స్ లాంటి తినుబండారాలు ఇస్తే తీసుకోవద్దని వాటిలో మత్తుమందు గంజాయి లాంటివి కలిపి పిల్లలని ఎత్తుకెళ్లి భిక్షాటన చేయిస్తారని బందీలుగా ఉంచుకొని వెట్టి చాకిరి చేపిస్తారని అన్నారు. కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పిల్లలంతా స్నేహం భావంతో కలిసి మెలిసి ఉండి ఉన్నత చదువులు చదివి జీవితంలో రాణించి సమాజ సేవలో భాగస్వామ్యులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల వైద్యాధికారి, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, షీ టీం ఇంచార్జి, గ్రామకార్యదర్శి, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

# బీజేపీ, కాంగ్రెస్ బీసీలను మోసం చేస్తున్నాయి..!

**– కూరపాటి వెంకటనారాయణ**

**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**

బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దొంగ నాటకాలు ఆడుతున్నాయని, బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం..బీసీల రిజర్వేషన్ల విషయంలో పార్లమెంట్ ను స్తంభింప చేయాల్సిన కాంగ్రెస్ పార్టీలు బీసీలను మోసం చేస్తున్నాయని రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ ఆరోపించారు. మంగళవారం కాకతీయ యూనివర్సిటీలోని ఎస్డీఎల్సీ ప్రాంగణంలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ చైర్మన్ ఆరేగంటి నాగరాజు గౌడ్ నేతృత్వంలో విద్యార్థులు 2వ రోజు ధర్మ పోరాట దీక్ష చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి కూరపాటి వెంకటనారాయణ దీక్షా శిబిరాన్ని ప్రారంభించి, అనంతరం ఆయన ధర్మ పోరాట దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడారు. కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ..అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టి ప్రభుత్వంపై పోరాడకుండా..చేతులు దులుపుకుంటే బీసీ సమాజం చూస్తూ ఊరుకోబోదన్నారు. అన్ని వర్గాల వారికి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను కల్పించిన కేంద్ర ప్రభుత్వం బీసీల జనాభా దామాషా రిజర్వేషన్లను ఎందుకు కల్పించడం లేదని ఆయన ప్రశ్నించారు. స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుండి బీసీలకు రాజకీయంగా చట్ట సభల్లో రిజర్వే షన్లు లేని కారణంగా బీసీలు విద్యా, ఉద్యోగ, వ్యాపార, వాణి జ్యం లాంటి అన్ని రంగాలను అగ్ర వర్ణాలు కబ్జా చేసి బీసీలను బానిసలుగా వాడుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ బడ్జెట్ సృష్టించేది బీసీలైతే..అధికారం చేబూని బీసీలు సృష్టించిన బడ్జెట్ ను నిలువునా దోచు కుంటు న్నారన్నారు. బీసీలకు రిజర్వేషన్లను కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం..బీసీలపై కక్షగట్టి బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుందని మండిపడ్డారు. రిజర్వేషన్లను ఇవ్వాల్సిన కేంద్ర ప్రభుత్వం ఇవ్వకపోవడం..మాట ఇచ్చిన ప్రకారం బీసీ రిజర్వేషన్లను కల్పించేందుకు పోరాడాల్సిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ లో పోరాటకపోవడం బీసీలను దగా చేయడమేనన్నారు. అదేవిధంగా బీసీలను మోసం చేసి భూస్థాపితం అయిన బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం ఆ పార్టీ వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను సాధించేంతవరకు ఈ పోరాటం ఆగదని, బీసీ రిజర్వేషన్ల పోరాటం ప్రారంభం మాత్రమేనని..ఇక గ్రామస్థాయి నుండి బీసీ ఉద్యమాన్ని పటిష్టం చేసి, 136 కుల సంఘ




నాయకులతో గల్లీ గల్లీ నా బీసీ ఉద్యమాన్ని చేపడుతూ..ఢిల్లీ మెడలు వంచుతామని కూరపాటి వెంకటనారాయణ హెచ్చరించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాతో పాటు చట్టసభలలో బీసీల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు సంఘాని మల్లేశ్వర్, కాకతీయ యూనివర్సిటీ వీసీ మెంబర్..తెలంగాణ రాష్ట్ర జేఏసీ కన్వీనర్ డాక్టర్ చిర్ర రాజు గౌడ్, బీసీ జేఏసీ నాయకులు ఆకుతోట శ్రీనివాస్, చీకటి శ్రీను, వేణు, మంద వీరస్వామి, వేముల మహేందర్ గౌడ్, ఏదునూరి రాజమౌళి, నాగరాజు పటేల్, నాగరాజు, సూర్య కిరణ్, అజయ్ సింగ్, అన్వేష్, నాగరాజు, రాజశేఖర్, గణేష్, నవీన్, సురేందర్, అనిల్, రవితేజ, ధర్మ తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శ

**వేద న్యూస్, చొప్పదండి :**

చొప్పదండి పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు టౌన్ ఉపాధ్యక్షుడు నిట్టు వేణు తల్లి నిట్టు కొమరవ్వ స్వర్గస్తులైనందున వారి కుటుంబ సభ్యులను చొప్పదండి మండల ఉపాధ్యక్షుడు టౌన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సంబోజి సునీల్, కాంగ్రెస్ నాయకుడు నూనె శేఖర్, కొలిమికుంట మాజీ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అమరగాని రాజకుమార్ గౌడ్, కాంగ్రెస్ మైనార్టీ మండల అధ్యక్షుడు జహంగీర్, బేకరి రాజేష్ పరామర్శించారు. వారి తల్లి కొమురవ్వ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించడం జరిగింది.



Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073

# పోతన ట్రాన్స్ఫర్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

**వేద న్యూస్, వరంగల్:**

బయో కంపోస్ట్ ప్లాంట్ ను అందుబాటులోకి తీసుకురావాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళవారం వరంగల్ పరిధి పోతన నగర్ లోగల సెకండరి ట్రాన్స్ఫర్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి సమర్ధ నిర్వహణకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ట్రాన్స్ఫర్ స్టేషన్లో అన్ని కంటైనర్లు సమర్థవంతంగా పనిచేస్తున్నాయో లేదో అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరమ్మతులకు గురైన కంటైనర్లను కాంట్రాక్టర్ల ద్వారా రిపేరింగ్ లు చేయించేలా చూడాలని, చెత్తను తరలించిన తర్వాత ట్రాన్స్ ఫర్ స్టేషన్ ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, ఇదే ప్రాంతంలో ఏర్పాటు చేస్తు న్న వాటర్ షెడ్డు ను పరిశీలించి అట్టి నిర్మాణ పను లను వేగంగా పూర్తి చేసి వాహనాలు శుభ్రం చేసుకోవడానికి వీలుగా ర్యాంప్ ఏర్పాటు చేయాలని అన్నారు. చేత్త సేకరణ, వాహనాల తరలింపు, విధులు ముగిసిన వెంటనే ఇక్కడే వాహనాలను శుభ్రపరుచుకునేలా చూడాలని తెలిపారు. విండ్రో కంపోస్ట్ ఏర్పాటు చేసిన షెడ్డును పరిశీలించి బయో కంపోస్ట్



ప్లాంటును త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని మేయర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఎం హెచ్ ఓ డా. రాజేష్, ఈఈ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య సమాజంలో విలువనిస్తుంది

**వేద న్యూస్, చొప్పదండి :**

విద్య మనకు విలువల్ని ఇస్తుంది వినయాన్ని ఇస్తుంది విజయాన్ని ఇస్తుంది. అందుకే ఒక్క విద్య మనతో ఉంటే సర్వం ప్రపంచం అంత ఉన్నట్టే అని బీ ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అమర్గాని రాజ్ కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు. స్వతంత్ర భారతదేశ తొలి విద్యా శాఖా మంత్రి మరియు గొప్ప స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని మనం ప్రతి నవంబర్ 11వ తేదీన విద్యా దినోత్సవం జరుపుకుంటున్నాం. ప్రతి దేశం యొక్క పునాది దాని విద్యార్థుల నైతిక పురోగతిపై ఆధారపడి ఉంటుంది అని, విద్య అంటే కేవలం పుస్తకాలు చదవడం, మార్కులు సంపాదించడం మాత్రమే కాదు.




ఇది ఒక సంపూర్ణమైన ప్రయాణం మనిషిని జ్ఞానవంతుడిగా, నైతిక విలువలు గల పౌరుడిగా, సమస్యలను పరిష్కరించగలిగే శక్తిగా మార్చే ప్రక్రియ. విద్య మన జీవితానికి వెలుగునిచ్చే దీపం వంటిది. ఇది అజ్ఞానం అనే చీకటిని పారద్రోలి, ఆలోచనలకు స్పష్టతనిస్తుంది అని పేర్కొన్నారు.

# ఎం.పి.జే.లో నాయకత్వ మార్పు

**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి :**

మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎం.పి.జే.) తెలంగాణా రాష్ట్ర నేతృత్వం లో అప్రత్యక్ష మార్పుతో రాజకీయ, సామాజిక మరియు మతపరమైన వర్గాలలో చర్చ మొదలైంది. గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న మొహమ్మద్ అబ్దుల్ అజీజ్‌ను పదవి నుంచి తప్పించారు. దీంతో సంస్థలో అంతర్గత ఉద్రిక్తతలు స్పష్టమయ్యాయి. మాజీ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ బషీర్ ఖాన్ ఈ మార్పును స్వాగతిస్తూ, ఇది సంస్థ ప్రయోజనాల కోసమే తీసుకున్న నిర్ణయమని తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 75 యూనిట్లు ఉన్నాయని చెప్పినప్పటికీ, వాస్తవానికి ఐదు యూనిట్లు మాత్రమే చురుకుగా పని చేశాయని బషీర్ ఖాన్ వెల్లడించారు. మిగతా యూనిట్ల గడువు ముగిసినా కొత్తగా ఎన్నికలు జరపలేదని చెప్పారు. ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్లు కేవలం మూడు జిల్లాల్లోనే ఉన్నాయని, వాటి పనితీరు నిరాశ కలిగించిందని ఆయన వ్యాఖ్యానించారు. ఖైదీల విడుదల గురించి అధ్యక్షుడు అందజేసిన గణాంకాలు సరైనవి కాదని, నాలుగేళ్లలో 147 కాదు 72మంది ఖైదీలే విడుదలయ్యారని స్పష్టం చేశారు. వారిలో ఎక్కువశాతం వరంగల్ మరియు సుబేదారీ యూనిట్ల కృషితో విడిపించబడ్డారని వివరించారు. ఎం.పి.జే.లో ఆర్థిక



లావాదేవీలపై కూడా తీవ్రమైన అనుమానాలు వ్యక్తమయ్యాయి. 2006 నుండి ఇప్పటివరకు ఆడిట్ నివేదికలు సమర్పించలేదని, ఆదాయం-ఖర్చు లెక్కలు సమావేశాల్లో ఉంచలేదని ఆయన ఆరోపించారు. అధ్యక్షుడు, ఖజాంచీ స్వేచ్ఛా ధోరణి వలన పారదర్శకత కోల్పోయిందని చెప్పారు. సంస్థా రాజ్యాంగం ఉల్లంఘించి అద్‌హాక్ కమిటీ ఏర్పాటు చేయడాన్ని కూడా ఆయన తప్పుబట్టారు. బషీర్ ఖాన్ తెలిపిన వివరాల ప్రకారం, 2022లో తాను, ఉపాధ్యక్షుడు డా. అహ్మద్ నాసిర్ మరియు ఫారూక్ కలిసి అధ్యక్షుడి అనర్హత కారణంగా రాజీనామా చేసినట్లు చెప్పారు. ప్రస్తుత నాయకత్వ మార్పు సంస్థను తిరిగి చురుకైన, పారదర్శకమైన మరియు ప్రజా మిత్ర దిశలో నడిపేందుకు అవసరమని బషీర్ ఖాన్ అభిప్రాయపడ్డారు. నూతన నాయకత్వం సంస్థా రాజ్యాంగం ప్రకారం నిర్మాణాన్ని పునరుద్ధరించి, కార్యకర్తల విశ్వాసాన్ని తిరిగి పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కన్నెకల్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఘరానా మోసం..!

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని మధ్యదళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వమే ఐకెపి, పిఎసిఎస్ ల ఆధ్వర్యం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర అందించాలని కృతనిశ్చ యంతో మండలంలోని వివిధ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టు కొని ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలో కొందరు అవినీతి అధికారుల చేష్టల వల్ల పలు రకాల అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. ధాన్యం కొనుగోలు కేంద్రం సెంటర్ నిర్వాహకులు కొందరు అధికారుల అండతో అక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ప్రభుత్వాన్ని మోసం చేసి రైతులకు అందజేసే బోనస్ సొమ్మును కొట్టేసిన ఉదాంతం ఇటీవల వెలుగులోకి వచ్చి అవినీతి అక్రమాలకు పాల్పడిన పిఏసిఎస్ సిబ్బందిని సస్పెండ్ చేసినప్పటికీ అవినీతికి అడ్డుకట్ట పడడం లేదు.

కన్నెకల్ కొనుగోలు కేంద్రాల్లో నిబంధనలకు నీళ్లు

మాడ్గులపల్లి మండలం కన్నెకల్ గ్రామంలో నిడమనూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో స్థానిక వ్యక్తికి కొనుగోలు బాధ్యతలు అప్పగించడంతో తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ నిబంధ నలకు వ్యతిరేకంగా తన ఇష్టరీతిగా వ్యవహరిస్తున్నాడు. రైతులు కన్నెకల్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం పోసి పాడిగాపులు కాస్తున్న సీరియ ల్ ను మెంటన్ చేయకుండా ముందు వచ్చిన రైతుల ధాన్యాన్ని కాంటాలు వేయకుండా తనకిష్టమైన వ్యక్తులకు సంబంధించిన దాన్యం ఎప్పుడు వచ్చిన కాంటాలు వేస్తున్న విషయం బహిరంగ రహస్యమే.

కన్నెకల్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఇలాంటి ఆరోపణలు అనేకం

నల్లగొండ జిల్లావ్యాప్తంగాపలుధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇలాంటి ఆనక తనకలు పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ధాన్యం కొనుగోలు కేంద్రంలోఏర్పాటు చేయా ల్సిన కనీస సౌకర్యాలనుఏర్పాటు చేయ కపోగా రైతుల నుండి అధిక తూకం అమాలి మామూలు, లారీ డ్రైవర్ మామూలు, ఇతర ఖర్చుల పేరుతో రైతుల నుండి ధాన్యాన్ని సేకరిస్తూ నిర్వాహకులు మోసాలకు పాల్పడుతున్నారు. కన్నెకల్ గ్రామం లోని దమనూరుప్రాథమికవ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో కనీస సౌకర్యాలైన టెంటు, విద్యుత్, త్రాగునీటి సౌకర్యం, పట్టా లు లేకపోవడం శోచనీయం. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా దాన్యం కొనుగోలు కేంద్రం లోపలికి లారీ వచ్చే అవకాశం లేకపోవడంతో లారీని రోడ్డుపై నిలిపి ఉంచారు. రైతులు కాంటాలు వేసిన ధాన్యాన్ని లారీలో వేసి పంపించడానికి సొంతంగా ట్రాక్టర్ ను ఏర్పాటు చేసుకొని బస్తాకు రూ.5 రూపాయలు కిరాయి చెల్లించడం తో పాటు లారీకి అదనంగా బస్తాకు రూ .1 రూపాయి చెల్లించ డం కోసం మెరుపు



అధికారులను ఆశ్రయించిన ఆగని అవినీతి

మాడ్గులపల్లి మండలం కన్నెకల్ గ్రామంలో నిడమనూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ నిబంధనలకు విరుద్ధంగా అధిక ధాన్యం తూకం వేస్తూ రైతులను మోసం చేస్తున్నారని స్థానిక రైతులు డి ఎస్ ఓ నల్లగొండ కు ఫిర్యాదు చేయగా స్పందించిన డి.ఎస్.ఒ కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశించడం జరిగింది. ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరిగిన అవినీతిని అడ్డుకట్ట వేసి అవినీతి కి పాల్పడిన నిర్వాహకులపై చర్యలు చేపట్టాల్సి ఉండగా రైతులతో మాట్లాడి ఇక నుండి ఇలాంటి సంఘటనలు జరగబోవు అని రైతులను స్థానిక నిర్వాహకులను సమన్వయం చేయడం విశేషం. ఈ సంఘటన చూసి ఆశ్చర్యానికి గురైన రైతులు కంచే చేను వేస్తే కాచేది ఎవరు అన్నట్లు అధికారుల తీరు ఉందని గుసగుసలాడడం విశేషం. ఇప్పటి కైనా ఉన్నతాధికారులు స్పందించి ఐకెపి కేంద్రాలలో జరుగుతున్న అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టి ఆరుగాలం అష్టకష్టాలు పడి పంటలు సాగుచేసిన రైతుల ధాన్యానికి మద్దతు ధరను అందించి అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని పలు రైతులు కోరుతున్నారు. ఈ విషయమై వివరణ కోరెందుకు నిడమనూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి తో పాటు విచారణ అధికారికి ఫోన్ లో సంప్రదించినప్పటికీ అందుబాటులోకి రాకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# ఆరుగురు మావోయిస్టుల మృతి..!

## - భారీ ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్న భద్రతా దళాలు

**వేద న్యూస్, డెస్క్:**

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో మంగళవారం ఉదయం మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య ఉధృతమైన ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఇంద్రావతి నేషనల్ పార్క్ పరిసరాల్లో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందగా, నలుగురు గాయపడ్డారని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనను బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ ధ్రువీకరించారు. ఎన్‌కౌంటర్ ఉదయం పది గంటల సమయంలో ప్రారంభమై గంటల తరబడి కొనసాగిందని అధికారులు తెలిపారు. భద్రతా దళాలు నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ లో భాగంగా అడవుల్లో శోధన చేపట్టగా, అక్కడ



దాక్కున్న మావోయిస్టులు ఆకస్మికంగా కాల్పులు ప్రారంభించినట్లు సమాచారం. ప్రతిగా డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, బీజాపూర్, దంతేవాడ దళాలు దీటుగా బదులిచ్చాయి. సెర్చ్ ఆపరేషన్ ముగిసిన అనంతరం భద్రతా బలగాలు సంఘటనా స్థలాన్ని పరిశీలించగా, ఆరుగురు మావోయి స్టుల మృతదేహాలు లభ్యమ య్యాయి. వారితో పాటు ఇన్సాస్ రైఫిల్స్, స్టెన్‌గన్, 303 రైఫిల్స్, పేలుడు పదార్థాలు, ఇతర యుద్ధ సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ పీ మాట్లాడుతూ, ఎన్‌కౌంటర్ ప్రాంతంలో అదనపు భద్రతా బలగాలను పంపినట్లు తెలిపారు. గాయపడ్డ నలుగురు నక్సల్స్‌ను అరెస్టు చేసి బీజాపూర్ జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్పీ యాదవ్ వెల్లడించారు. భవిష్యత్‌లో ఇలాంటి నక్సల్ దాడులను అరికట్టేందుకు బలగాలు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

# అటవీ శాఖ అధికారిపై దాడి!



**వేద న్యూస్, నాగర్ కర్నూల్:**

ఫారెస్ట్ భూమి ఆక్రమణకు యత్నిస్తున్న వారిని అడ్డుకునే క్రమంలో అటవీశాఖ అధికారిపై దాడి చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం అండ్ రేంజ్ ముక్కిడిగుండం గ్రామ పరిసర ప్రాంతంలో ఫారెస్ట్ భూమిని ఆక్రమిస్తుండగా, అక్కడ ఎఫ్ఎస్ వో జయరాజు విధినిర్వాహణలో భాగంగా అడ్డుకోగా, కొందరు వారిపై దాడి చేసి గాయపరిచారు. దీంతో అక్కడికి ఎఫ్డిఓ చంద్రశేఖర్ అధికారులు రోహిత్ గోపిడి తదితర సిబ్బంది వెళ్లి ఆయన్ను పరామర్శించారు. సమీప కొల్లాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ వారిపై దాడి క్షమించారానిదని, అధికారులు ఈ విషయం పై వెంటనే స్పందించి దాడిచేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ కోరింది. నిందితుల దాడిని ఖండిస్తున్నామని, ఫారెస్ట్ డిపార్ట్మెంటుకు అండగా ఉంటామని ఓ ప్రకటనలో వెల్లడించింది.

వేద న్యూస్
బుధవారం నవంబర్ 12, 2025

# ఒకే వేదికపై విజయ్, రష్మిక?

**– 'ది గర్ల్‌ఫ్రెండ్' సక్సెస్ మీట్‌లో..!**
**– ముఖ్య అతిథిగా రౌడీ హీరో**



**వేద న్యూస్, డెస్క్:**

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో నటించిన సూపర్ హిట్ చిత్రం ది గర్ల్ ఫ్రెండ్. ఈ సినిమాకు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించగా.. దీక్షిత్ శెట్టి కథానాయకుడిగా నటించాడు. గీతా ఆర్ట్స్ ఈ చిత్రాన్ని నిర్మించింది. ఈ సినిమాకు ఇటీవలే ప్రేక్షకుల ముందుకు మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. వీకెండ్‌తో కాకుండా వీక్ డేస్‌లో కూడా ఈ చిత్రానికి హౌస్ ఫుల్ బోర్డులు కనిపించాయి. అయితే ఈ సినిమా సాధించిన విజయం పట్ల చిత్రబృందం నవంబర్ 12న సక్సెస్ మీట్ నిర్వహించబోతుంది. అయితే ఈ సక్సెస్ మీట్‌కు ముఖ్య అతిథిగా స్టార్ నటుడు విజయ్ దేవరకొండ రాబోతున్నట్లు తెలుస్తుంది. దీంతో ఈ వేడుక మరింత గ్రాండ్‌గా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఎంగేజ్‌మెంట్ రూమర్స్ తర్వాత రష్మిక-విజయ్ ఒకేసారి వేదిక మీద కనిపించబోతుండటంతో ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.గర్ల్ ఫ్రెండ్ సినిమా కథ విషయానికి వస్తే.. భూమా (రష్మిక మందన్న) పీజీ చేయడానికి హైదరాబాద్ లోని ఓ కాలేజ్ లో జాయిన్ అవుతుంది. అదే కాలేజ్ లో పీజీ చేయడానికి వచ్చిన విక్రమ్ (దీక్షిత్ శెట్టి) భుమాని చూసి ఇష్టపడతాడు. ఒక బలహీనమైన క్షణంలో భూమా కూడా విక్రమ్ ని ఇష్టపడుతుంది. విక్రమ్ కి జెలసీ, పోసిస్సివెన్స్ ఎక్కువ. తనది పాత కాలం మనస్తత్వం. విక్రమ్ తో రోజులు గడుపుతున్నకొద్ది భూమాకి కొన్ని విషయాలు అర్ధమౌతూవస్తుంటాయి. రిలేషన్షిప్ లో ఓ చిన్న బ్రేక్ కావాలని ఆడుతుంది. ఆ తర్వాత ఏం జరిగింది? విక్రమ్ ఎలా రియాక్ట్ అయ్యాడు ? ఈ కథలో దుర్గా (అను ఇమ్మానుయేల్) పాత్ర ఏమిటి? చివరికి భూమా ఎలాంటి నిర్ణయం తీసుకుందనేది మిగతా కథ.

# డిజిటల్ గోల్డ్ పెట్టుబడిపై గందరగోళం!

**– సెబీ సూచనలు ఇవే..**

**వేద న్యూస్, డెస్క్:**

రికార్డుస్థాయిలో పరుగులు పెడుతున్న బంగారం ధరలు.. గోల్డ్ ఇన్వెస్ట్‌మెంట్స్‌కున్న రకరకాల మార్గాలపట్ల మదుపరులను విపరీతంగా ఆకర్షింపజేస్తున్నాయి. ఈ క్రమంలోనే కొందరు సంప్రదాయ పద్ధతిలో పసిడి నాణేలు, బిస్కట్లు, కడ్డీలు, నగలను కొనేందుకు ఇష్టపడుతుంటే.. ఇంకొందరు డిజిటల్ గోల్డ్, గోల్డ్ ఈటీఎఫ్‌లు, బాండ్లు, సెక్యూరిటీలవైపు మొగ్గు చూపుతున్నారు. అయితే ఇదే అదనుగా ఇటీవలికాలంలో డిజిటల్ మోసాలు విజృంభిస్తున్నాయి. దీంతో సెక్యూరిటీస్ ఎక్సేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) అప్రమత్తమైంది. తాజాగా డిజిటల్ గోల్డ్‌సాధనాల్లో పెట్టుబడుల గురించి మదుపరులను హెచ్చరించిన విషయమూ తెలిసిందే. సెబీ నియంత్రిత గోల్డ్ ప్రొడక్ట్స్‌తో పోల్చితే అవి భిన్నంగా ఉంటాయని, అమాయక ఇన్వెస్టర్లు రిస్క్‌లోపడే ప్రమాదం ఉందన్న సంగతీ విదితమే. దీంతో ఇన్నాళ్లూ డిజిటల్ గోల్డ్‌పై పెట్టుబడులు పెడుతూ వచ్చిన వారంతా ఇప్పుడు ఒక్కసారిగా భయాందోళనలకు గురవుతున్నారు. ఈ క్రమంలోనే తమ పెట్టుబడులను అలాగే ఉంచుదామా? లేక వెనక్కి తీసుకుందామా? అన్న డైలమాలో పడిపోయారు.

**ఇంతకీ సెబీ ఏం చెప్పింది?**

'కొన్ని డిజిటల్, ఆన్‌లైన్ వేదికలు ఆయా 'డిజిటల్ గోల్డ్/ఈ-గోల్డ్ ప్రొడక్ట్స్'లో పెట్టుబడులు పెట్టేలా ఇన్వెస్టర్లకు రకరకాల ఆఫర్లు చేస్తున్నట్టు మా దృష్టికి వచ్చింది. భౌతిక బంగారంలో పెట్టుబడి కోసం ప్రత్యామ్నాయంగా ఉన్నదే ఈ డిజిటల్ గోల్డ్. అయితే మా నియంత్రణలో ఉన్న గోల్డ్ ప్రొడక్ట్స్‌తో చూస్తే.. సదరు డిజిటల్ గోల్డ్ ప్రొడక్ట్స్ భిన్నమైనవి. ఎందుకంటే అవి సెక్యూరిటీలుగాగానీ లేదా కమోడిటీ డెరివేటివ్‌లుగాగానీ నమోదు కాలేదు. మా పరిధిని దాటి అవన్నీ పనిచేస్తూ ఉంటాయి. ఒకవేళ రేపటి రోజున అవి మూతబడితే మదుపరులు నష్టపోయినట్టే. సెబీ మదుపరి రక్షణ వ్యవస్థ కింద మీరు ఉండరు కాబట్టి చట్టరీత్యా మేమూ ఏమీ చేయలేని పరిస్థితి. కనుక మదుపరులు ఈ రకమైన పెట్టుబడుల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి' అని సెబీ గత వారం ఓ సర్క్యులర్‌లో స్పష్టం చేసింది




**ఇదీ సంగతి..**

గోల్డ్, గోల్డ్ సంబంధిత సాధనాల్లో పెట్టుబడులు పెట్టాలనుకునే మదుపరులు సెబీ రెగ్యులేటెడ్ గోల్డ్ ప్రొడక్ట్స్‌ను పరిశీలించవచ్చు. మల్టీ కమోడిటీ ఎక్సేంజ్‌పై ట్రేడయ్యే ఎక్సేంజ్-ట్రేడెడ్ కమోడిటీ డెరివేటివ్ కాంట్రాక్టులు, మ్యూచువల్ ఫండ్స్ ఆఫర్ చేసే గోల్డ్ ఎక్సేంజ్-ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్‌లు), స్టాక్ ఎక్సేంజీల్లో ట్రేడయ్యే ఎలక్ట్రానిక్ గోల్డ్ రిసిప్ట్స్ (ఈజీఆర్‌లు) వంటివి అందుబాటులో ఉన్నాయని సెబీ చెప్తున్నది. అలాగే సెబీ రెగ్యులేటెడ్ ఇంటర్మీడియరీల ద్వారానే ఈ పెట్టుబడులకు వెళ్లాలని, అప్పుడే తమ విధివిధానాలకు లోబడి మదుపరుల పెట్టుబడులు రక్షణాత్మకంగా ఉంటాయని సూచిస్తున్నది.

**రూ.1,300 పెరిగిన బంగారం ధర**

బంగారం ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. సోమవారం ఒక్కరోజే ఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాముల రూ.1,300 పుంజుకొని రేటు రూ.1,25,300ను తాకింది. కిలో వెండి విలువ కూడా రూ.2,460 ఎగసి రూ.1,55,760కి ఎగబాకింది. ఇక హైదరాబాద్‌లో 24 క్యారెట్ తులం రూ.1,800 పెరిగి రూ.1,23,820గా నమోదైంది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) రూ.1,650 అందుకొని రూ.1,13,500కు చేరుకున్నది. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ 83.12 డాలర్లు ఎగసి 4 వేల డాలర్ల మార్కుకు ఎగువన 4,082.84 డాలర్ల వద్ద ముగిసింది. అలాగే సిల్వర్ 49.93 డాలర్లకు పెరిగింది. కాగా, అమెరికా స్థూల ఆర్థిక గణాంకాలు బలహీనంగా ఉండటంతో మదుపరులు తమ పెట్టుబడుల రక్షణార్థం పసిడి వైపునకు కదులుతుండటమే ధరల పెరుగుదలకు కారణమని ట్రేడర్లు మార్కెట్ సరళిని విశ్లేషిస్తున్నారు.

**మరి నిపుణులు ఏం చెప్తున్నారు?**

సెబీ నియంత్రిత ప్రొడక్ట్స్‌లో మీ డిజిటల్ గోల్డ్ పెట్టుబడులు లేకపోతే వాటిని తక్షణమే ఉపసంహరించుకోండి. దీనివల్ల మదుపరులకు కొంతమేర నష్టం వాటిల్లవచ్చు. అయితే 100 శాతం నష్టపోయే ప్రమాదం నుంచి మాత్రం తప్పించుకుంటారు. ఆకర్షణీయ యాప్‌ల మాయలోపడి, విశ్వసనీయతను గాలికి వదిలేయవద్దు. గోల్డ్ ఈటీఎఫ్‌లు, ఈ-గోల్డ్ రిసిప్ట్‌లు సెబీ రెగ్యులేటెడ్ ప్రొడక్ట్స్. వీటిలో పెట్టుబడులు సురక్షితం. చట్టపరమైన రక్షణ కూడా ఉంటుంది.

# సుమిత్ 'వీసా' రిజెక్షన్ - దరఖాస్తును తిరస్కరించిన చైనా

**వేద న్యూస్, డెస్క్:**

భారత అగ్రశ్రేణి టెన్నిస్ ప్లేయర్ సుమిత్ నగాల్‌కు చుక్కెదురైంది. అతడు ఆస్ట్రేలియన్ ఓపెన్-2026 అర్హత పోటీలుగా భావించే ఈవెంట్లో పోటీ పడేందుకు చైనాకు వెళ్లాల్సి ఉండటంతో.. వీసాకు దరఖాస్తు చేసుకోగా అది తిరస్కరణకు గురైంది. ఇందుకు డ్రాగన్ దేశం ఏ కారణాన్నీ వెల్లడించలేదు. ఈ క్రమంలో సోషల్ మీడియా వేదికగా భారత ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. సాధారణ ప్రజలు సైతం వీసాలు పొందుతుండగా.. అథ్లెట్లకు మద్దతు లేకపోవడాన్ని ప్రశ్నిస్తూ పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 28 ఏళ్ల సుమిత్.. చైనా ఆతిథ్యమివ్వబోతున్న ఆస్ట్రేలియన్ ఓపెన్ ఆసియా-పసిఫిక్ వైల్డ్‌కార్డ్ ప్లేఆఫ్‌లో పోటీ పడేందుకు సన్నద్ధమవుతున్నాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్-2026కు అర్హతగా భావించే ఈ పోటీలు నవంబర్ 24 నుంచి 29 మధ్య చైనాలోని చెంగ్‌డూలో జరగనున్నాయి. ఇందులో చైనా, జపాన్, భారత్ సహా ఆసియా దేశాలకు చెందిన అగ్రశ్రేణి ఆటగాళ్లు మెయిన్ డ్రా వైల్డ్‌కార్డ్ కోసం పోటీపడతారు. సుమిత్ ఇందులో క్వాలిఫైయర్‌గా కాకుండా మెయిన్ సంపాదించుకున్నాడు. అకారణంగా తిరస్కరణకు గురైన తన వీసా సమస్యను నగాల్ సోషల్ మీడియా వేదికగా షేర్ చేశాడు. ఈ విషయమై చైనా రాయబారి, సంబంధిత కార్యాలయం నుంచి తక్షణ సాయం కోరుతూ.. భారతదేశంలోని చైనా రాయబారి షు ఫీహాంగ్, చైనా రాయబార కార్యాలయ ప్రతినిధి యు జింగ్‌లకు ట్యాగ్ చేశాడు.



**సోషల్ మీడియాలో వ్యతిరేకత..**

సుమిత్ నగాల్ విషయంపై సోషల్ మీడియా వినియోగదారులు భిన్న రకాలుగా స్పందిస్తున్నారు. భారత ప్రభుత్వం ఎందుకు జోక్యం చేస్కోలేదని ఒకరు ప్రశ్నించగా.. సాధారణ వ్యక్తులు సులభంగా చైనాకు వెళ్తున్న తరుణంలో ఓ ప్రముఖ అంతర్జాతీయ టెన్నిస్ ఆటగాడి వీసా తిరస్కరణకు గురికావడం వింతగా ఉందని మరొకరు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని కేంద్ర విదేశాంగ శాఖకు ట్యాగ్ చేస్తూ.. నగాల్ సమస్యను వెంటనే పరిష్కరించాలని వ్యాఖ్యానించారు. భారత్‌లోని అగ్రశ్రేణి టెన్నిస్ ఆటగాళ్లు టోర్నమెంట్లకు వీసా పొందేందుకు ఇబ్బంది పడుతున్న పరిస్థితి తలెత్తడం శోచనీయం అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు2024లో జరిగిన ఆస్ట్రేలియన్ ఓపెన్లో సుమిత్.. తనకంటే మెరుగైన ర్యాంక్సింగ్స్ కలిగిన అలెగ్జాండర్ బుబ్లిక్‌ను ఓడించాడు. దీంతో అతడు మాస్టర్స్-1000 క్లే ఈవెంట్ మ్యాచ్ గెలిచిన తొలి భారతీయుడిగా గుర్తింపు పొందాడు. నగాల్.. ప్రస్తుతం ఏటీపీ ర్యాంకింగ్స్‌లో 275వ స్థానంలో ఉన్నాడు. జులై 2024లో కెరీర్‌లోనే అత్యుత్తమంగా 68 పాయింట్లు సాధించాడు. అతడు ఇటీవల అంతగా ఫామ్‌లో లేనప్పటికీ.. భారత అగ్రశ్రేణి పురుషుల సింగిల్స్‌ఆటగాడిగా కొనసాగుతున్నాడు.

# నరేశ్ యాక్షన్ మోడ్

**'పొలిమేర' మేకర్స్‌తో 'అల్లరి' హీరో మూవీ..**




**వేద న్యూస్, డెస్క్:**

టాలీవుడ్ నటుడు అల్లరి నరేశ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా థ్రిల్లర్ '12 రైల్వే కాలనీ'. ఈ సినిమాకు నాని కాసరగడ్డ దర్శకత్వం వహిస్తుండగా.. 'శ్రీనివాస సిల్వర్ స్క్రీన్' బ్యానర్‌పై శ్రీనివాస్ చిట్టూరి నిర్మిస్తున్నాడు. డాక్టర్ కామాక్షి భాస్కర్ల హీరోయిన్‌గా నటిస్తుంది. 'పొలిమేర' మరియు 'పొలిమేర 2' వంటి విజయవంతమైన చిత్రాల దర్శకుడు డాక్టర్ అనిల్‌విశ్వనాథ్ ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలను అందిస్తూ షో రన్నర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. సాయికుమార్, వైవా హర్ష, గెటప్ శ్రీను, సద్దాం, గగన్ విహారి, అనిష్ కురువిల్లా, మధుమణి తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తుండగా భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు.

# దక్షిణాఫ్రికా సిరీస్‌కు సిరాజ్ రెడీ!

**వేద న్యూస్, డెస్క్:**

ఈ నెల 14న నుంచి స్వదేశంలో దక్షిణాఫ్రికాతో రెండు టెస్టుల సిరీస్ ప్రారంభం కానున్నది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో తొలి మ్యాచ్ జరుగనున్నది. డిఫెండింగ్ వరల్డ్ టెస్ట్ చాంపియన్ దక్షిణాఫ్రికాపై మెరుగైన ప్రదర్శన చేయాలని టీమిండియా ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ భావిస్తున్నాడు. సిరాజ్ భారత బౌలింగ్ లైనప్‌కు నాయకత్వం వహించనున్నాడు. టాప్ టెస్ట్ ర్యాంకర్ జస్‌ప్రీత్ బుమ్రాతో కలిసి బౌలింగ్ భారం మోయబోతున్నాడు. 2025-27 ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ సైకిల్ అత్యధిక వికెట్లు తీసిన ఈ హైదరాబాద్ బైలర్ స్వదేశంలో జరుగనున్న టెస్ట్ సిరీస్‌లో తనదైన ముద్రవేయాలని భావిస్తున్నాడు. వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో భారత జట్టు మూడోస్థానంలో ఉంది. ఈ సైకిల్ ప్రారంభంలో స్వదేశంలో జరిగిన టెస్టుల్లో భారత జట్టు వెస్టిండిస్‌ను ఓడించడంతో పాటు ఇంగ్లండ్‌తో జరిగిన ఐదుటెస్టుల 2-2తో సిరీస్‌ను సమం చేసింది. అదే సమయంలో దక్షిణాఫ్రికా పాకిస్తాన్‌తో జరిగిన 1-1తో డ్రాతో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ని సాధించింది. ఈ సిరీస్ డబ్ల్యూటీసీ సైకిల్‌లో కీలకమైంది తెలిపాడు. దక్షిణాఫ్రికా డిపెండింగ్ చాంపియన్స్ కాబట్టి.. పాకిస్తాన్‌తో జరిగిన సిరీస్‌ను 1-1తో డ్రా చేసుకున్నప్పటికీ.. ఆ జట్టుపై రాణిస్తామని సిరాజ్ విశ్వాసం వ్యక్తం చేశాడు. ప్రస్తుతం టీమిండియా మంచి ఫామ్‌లోనే ఉందని తెలిపాడు. ఇంగ్లండ్‌పై రాణించడంతోపాటు వెస్టిండీస్ సిరీస్‌ను గెలిచామని సిరాజ్ జియోస్టార్‌తో చెప్పుకొచ్చాడు. ఇంగ్లండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లోనూ సిరాజ్ అద్భుతంగా రాణించాడు. 23 వికెట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. వెస్టిండీస్‌పై సైతం అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించాడు. రెండు మ్యాచుల్లో పది వికెట్లు పడగొట్టాడు. దక్షిణాఫ్రికాతో టెస్ట్ సిరీస్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని.. సవాల్ ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు సిరాజ్ తెలిపాడు




# జూబ్లీహిల్స్‌లో ఓటేసిన గోపిచంద్!

**వేద న్యూస్, డెస్క్:**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక పోలింగ్ శాంతియుతంగా కొనసాగుతోంది. మంగళవారం ఉదయం ప్రారంభమైన ఓటింగ్‌లో సాధారణ ఓటర్లతో పాటు సినీ ప్రముఖులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి కుటుంబంతో పాటు నటుడు శ్రీకాంత్ కుటుంబం తదితరులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. నటుడు గోపిచంద్ కూడా తన ఓటు హక్కును వినియోగించుకున్నాడు. శ్రీనగర్ కాలనీలోని మహిళ సమాజం పోలింగ్ కేంద్రంకు వచ్చిన గోపిచంద్ తన ఓటు హాక్కుని వినియోగించుకుని కెమెరాలకు ఫోజులిచ్చాడు.

